ధర్మయేవ సదా మూలం, ధర్మయేవ సదా గుణం. సమస్తమునకు ధర్మమే మూలాధారం. ధర్మమునకు మించిన సద్గుణము మరొకటి లేదు. ఇట్టి ధర్మము వ్యక్తి ధర్మమనియు, గృహస్థ ధర్మమనియు, సామాజిక ధర్మమనియు, రాజ్యధర్మమనియు నాలుగు విధములుగా వుంటున్నాయి. ఇవన్నీ కూడను ఒకదానినొకటి ఆశ్రయించి అన్యోన్యానురాగము చేత అభివృద్ధి చెందుచున్నవి. ఇవన్నీ కూడను అవినాభావ సంబంధము అన్యోన్యాశ్రయము. వ్యక్తి ధర్మము సరిగా లేకపోయిన గృహస్థ ధర్మము నశిస్తుంది. ఈ గృహస్థ ధర్మము నశించిన సామాజిక ధర్మము క్షీణిస్తుంది. సామాజిక ధర్మము క్షీణించిన రాజ్యము అధఃపతనమై పోతుంది. కనుక రాజ్యము యొక్క క్షేమము అంతయు వ్యక్తి ధర్మముపైనే ఆధారపడి వున్నది. మానవులకు ధర్మ అర్థ కామములనేవి పురుషార్థములుగా భావించి యీ మూడే మానవుని ప్రధాన సూత్రములుగా విశ్వసించినది. ఏ దేశము వారలైనా, ఏ కాలము వారలైనా, ఏ పరిస్థితుల వారలైనా మానవునకు యీ మూడు ప్రధాన సూత్రములు. ఇట్టి ధర్మశాస్త్రములను వృద్ధింప చేసి, పోషించి, ప్రచారింప చేసినవాడు మనువు. కనుకనే మనువు మానవ రాజ్యమునకు ప్రధాన సూత్రధారియై అతను ఒక తండ్రిగా నిలుస్తూ వచ్చాడు. ఈ ధర్మశాస్త్రమునకు మనువే మూలాధారము.

రెండవది అర్థశాస్త్రము. ధనము యేవిధముగా వుపయోగించాలి. ఏ విధముగా సంపాదించాలి. ఏ విధముగా అనుభవించాలి, ఏ విధముగా దానిని వ్యాప్తిగావించాలి అనే విషయమును చక్కగా విచారణ చేసినవాడు ఒక వ్యక్తి. అతనే చాణక్యుడు. అతనికి మరొక పేరు కౌటిల్యుడు. ఇతనికి యింకొక పేరు విష్ణుగుప్తుడని. చాణక్యుడు, కౌటిల్యుడు, విష్ణుగుప్తుడు యీ మూడు కూడను అతని పేర్లు. విష్ణుగుప్తుడని పెట్టిన పేరు. కౌటిల్యుడనగా కౌటిల్య గోత్రములో పుట్టినవాడు కనుక కౌటిల్యుడని మరొక పేరు. అంతేకాదు కుటిల చిత్తుడుగా వుండుట చేత కౌటిల్యుడని పేరు వచ్చింది. చాణక్యుడనగా అతను జన్మించిన గ్రామము పేరు చాణుక్యగ్రామము. ఆ చాణుక్య అనే గ్రామమునుండి ఆవిర్భవించినవాడు కనుక ఆ గ్రామము పేరుబట్టి చాణక్యుడని. పూర్వకాలమందు ఒకొక్క వ్యక్తి తన గ్రామము పురస్కరించుకొని దాని జ్ఞాపకార్థముగా వారు పేరును పెట్టుకొనేవారు. పూర్వము vice chancellor గోకాక్ మీకు తెలుసు. ఆ గోకాక్ పేరుకు యేమాత్రము అర్థము లేదు. అతను పుట్టిన గ్రామము పేరు అది. అతని గ్రామము పేరు గోకాక్ అని పెట్టుకున్నాడు. ఆంధ్రప్రదేశ్‌లో పండితుడు వుంటున్నాడు నారాయణాచార్యులు. అతను పుట్టపర్తిలో పుట్టినవాడు కనుక అతనికి పుట్టపర్తి అని పేరు. అదేవిధముగనే యీ చాణక్యుడు చాణుక్యపురమునందు పుట్టినవాడు కనుక అతనికి

ఆ గ్రామము పేరు పెట్టారు. అర్థ శాస్త్రమునందు యీ చాణిక్యుడు ఆధారము.

ఇంక కామ శాస్త్రము. కామ శాస్త్ర మనగా కేవలము యిచ్ఛా శక్తిని అభివృద్ధి పరచుకోటము. ఏ విధముగా యీ యిచ్ఛను అభివృద్ధి గావించుకోవాలి; ఏ విధముగా పవిత్రముగావించుకోవాలి అనే విషయమును స్ఫూరించాడు. ఈ కామ శాస్త్రమునకు వాత్స్యాయని దీనికి కర్త. ఒక్కొక్క శాస్త్రమునకు ఒక్కొక్కడు ఆధారముగా నిలుస్తూ వచ్చారు. ధర్మ శాస్త్రమునకు మనువు, అర్థ శాస్త్ర మునకు చాణిక్యుడు, కామ శాస్త్ర మునకు వాత్స్యాయని యీ ముగ్గురూ చాల ఆదర్శ పురుషులు. ఐతే యీ మూడూ కూడను ప్రత్యేకించి ఒకదానికొకటి ఆశ్రయించి అన్యోన్య ఆశ్రయముగా పోషిస్తూ వచ్చారు. ధర్మమును అనుసరించియే అర్థము. ధనమును ధర్మరూపములో ఆర్జించాలి. ధర్మమార్గములో పోషించాలి. ధర్మమార్గములో అనుభవించాలి. అప్పుడే యీ అర్థమునకు సార్థకత యేర్పడుతుంది. కనుక ధర్మమును పురస్కరించుకొని యే అర్థము అభివృద్ధి గావించాలి. అనుభవించాలి. కామము అనగా యిచ్ఛాశక్తి desire. ఈ desires కూడను ధర్మార్థము ననుసరించియే కోరికలు అనుభవించాలి. ధర్మమునకు విరుద్ధముగా కాని, అర్థమునకు విరుద్ధముగా కాని మనము యీ కామమును అనుభవించరాదు. ధర్మార్థముగా అనుభవించిన యిచ్ఛాశక్తియే సార్థకమవుతుంది. ఏతావాతా ధర్మార్థ కామములు మానవునికి ప్రధానమైన ప్రాణములు. ప్రాచీన కాలమునుండి యీ విధమైన దీనిని అనుసరిస్తూ మానవులు తమ యొక్క మానవత్వమును పోషించుకుంటూ వచ్చారు. ఐతే అర్థకామమనేది ధర్మమనేది కాలానుగుణ్యముగా కొంత మార్పు చెందుతూ వుంటాయి. ప్రతి విషయము కూడను దేశకాల పరిస్థితుల ప్రభావము పురస్కరించుకొని మార్పు చెందుతూ వుంటుంది.

రెండవ ప్రపంచ ప్రపంచ యుద్ధము ముగిసి 45 సంవత్సరములైనది. ఇది ముగించటం 1945. ఏతావాతా ఆ కాలమునందే డుక్కర్ అనే వాడు మేనేజిమెంటు గురించి వ్రాస్తూ వచ్చాడు. అప్పటి కాల పరిస్థితులను పురస్కరించుకొని ఆ మేనేజ్‌మెంటును వారు సరైనదిగా విశ్వసిస్తూ వచ్చారు. డుక్కర్ మేనేజ్‌మెంటు లోపల ఒక విధమైన నెగిటివ్‌ను మాత్రమే డెవలప్ చేస్తూ వచ్చాడు. world war ముగిసిన తరువాత ఒక్కొక్క దేశములో పరిస్థితులు చాలా మార్పు చెందుతూ వచ్చాయి. అప్పటి పరిస్థితి లోపల యీ వ్యాపారము లన్నీ కూడను ఆదేశములకు మాత్రమే సంబంధించినవిగా వుండేవి. క్రమక్రమేణా దీనిలో కొంత మార్పు గావించుకుంటూ కొన్ని కూర్పులను గావించుకుంటూ క్రైజియర్ కార్పొరేషన్ అనే వాడు మరొక మేనేజ్‌మెంటు ప్రారంభించాడు. ఇతను ఒక ప్రొడక్షన్ మాత్రమే లక్ష్యముగా పెట్టుకుంటూ వచ్చాడు. ఈ ప్రొడక్షన్ వల్ల కేవలం ధనం సంపాదించాలనేదే అతను లక్ష్యంగా తీసుకున్నాడు. ఈ ప్రొడక్షన్ అనేదానిలోగానీ, యీ వ్యాపార మనే దానిలోగాని మేనేజ్‌మెంటులోగాని కేవలం ఒక life less గా వారు భావిస్తున్నారు. ఈ వ్యాపారంలో కొంచెం అలక్ష్యంగా ప్రవర్తించటానికి మూలకారణ

1060 88903

ము ఏమిటి? ఇది జడమైనది. లోకసంబంధమైన వ్యవహారములని మనము భావిస్తున్నా
ము. మానవుడెంత చిన్నకార్యము చేసినప్పటికిని దానిలో కొన్ని ప్రాణసమానమైనవి వుం
టున్నాయి సూత్రములు. మానవుడు పైకి ఆకారముగా కన్పించినప్పటికిని అతనిలో ఐదు
విలువైన ప్రాణములు అతన్ని సంరక్షిస్తూ వస్తున్నాయి. ప్రాణ, అపాన, వ్యాన, ఉదాన, సమాన
అనేటువంటి ప్రాణములు, యివి లేకపోతే, యిందులో యే ఒకటి క్షీణించినప్పటికి
మానవుని ఆరోగ్యం చెడిపోతుంది. అదే విధముగనే వ్యాపారంలో కూడా ఐదు ప్రాణములు
వుంటున్నాయి. ఇందులో యే ప్రాణము క్షీణించినప్పటికిని వ్యాపారము కుంటుపడుతుంది.

ఈ వ్యాపారములో మొట్టమొదటిది - ఉత్పత్తి. పదార్థముల ఉత్పత్తి.
ఐతే ఉత్పత్తి చేసిన దానిని కేవలం అలక్ష్యముగా వుంచరాదు. ఈ ఉత్పత్తి యైన పదార్థము
లను క్రోఢీకరణ చేసుకోవాలి. collection చేసుకున్న వస్తువులను కాపాడుకుంటూ
రావాలి. ఈ రక్షింపబడినదానిని మనము ఏ మార్కెట్టుకో యే ఏజంట్సుకో కొంత సంబం
ధబాంధవ్యము కల్పించాలి. ఈ విధముగా సప్లై చేయటానికి తగిన విధముగా మనము
develop చేసుకోవాలి. ఈ విధముగా యిందులో యీ ఐదు లేకపోతే వ్యాపారము కేవలము
క్షీణిస్తుంది. నష్టపోతుంది. కనుక యీ వ్యాపారమునందు ఐదు ప్రాణములు ఏమిటి? మొ
ట్టమొదటిది Production. Protection రెండవది. Collection మూడవది. నాల్గవది
connection. ఐదవది direction. ఈ ఐదు వ్యాపారమునకు ప్రాణములు. ఇందులో
ఏ ఒక్కటి లేకపోయినప్పటికిని వ్యాపారములో మనము నష్టము ననుభవిస్తాము. కాని ఒక ప్రొ
డక్షన్ మాత్రమే తీసుకుంటే ఏ విధమైన collection లేకుండా వుంటుంది. ఏ విధమైన
collection లేకుండా పోతే యే విధమైన protection లేకుండా వుంటుంది. కనుక అన్ని
కూడను ఆయా సమయమునకు అత్యవసరమే. వస్తువులు production చేసి
collection చేసి protection చేసి పెట్టుకున్నాము. దీనికి మార్కెట్‌కో, ఏ ఏజంటుకో
connection లేకపోతే యిది కేవలము క్షీణించిపోతుంది యీ పదార్థము. రైలుకు
యింజను ముందు గార్డు వెనుక. కనుక production అనేది యింజను. direction
అనేది గార్డు. ఈ Production కి direction కి మధ్య collection, protection
connection యీ మూడు కలిసి వుంటున్నాయి. ఈ ఐదింటిని లక్ష్యములో పెట్టుకు
న్నామంటే మనము మేనేజ్‌మెంటు యే విధముగా దీనిని అనుభవించాలనే విషయము
గుర్తించుకోవచ్చును.

ఐతే యీ పంచప్రాణములు nature of nation కి సంబంధించిన
దిగా వుంటుండాలి. ఏ ఏ దేశము యొక్క పరిస్థితుల ప్రభావములు, ఏ ఏ దేశము యొ
క్క discipline ను అనుసరించి యీ వ్యాపారము సంబంధించినదిగా వుండాలి. నేటి వ్యాపా
రములన్నీ కూడను ఒక్క nation కు మాత్రమే సంబంధించినదిగా లేదు. Internat-
ional గా వుంటున్నది యీ వ్యాపారమంతా. మనము అనేక మిషన్లు విదేశములనుండి

తెప్పించుకుంటున్నాము. ఆ మిషను యేదైనా చెడిపోతే ఆ parts విదేశములనుండి తెప్పించుకుంటున్నాము. కనుక యీ విధమైన వ్యాపారము nation దాటి international వ్యాప్తి అయిపోయింది. ఒక చిన్న example. కారులో corporator వుంటున్నది. యీ corporator లోంచి పెట్రోలు పోవటానికి చిన్న పైపువుంటుంది. దాని పేరు జెట్. యీ జెట్ మన ఇండియాలో తీసుకుంటే ఒక రూపాయి రెండు రూపాయలకు లభిస్తుంది. దీనినే అమెరికానుండి తెప్పించుకుంటే 200 లేక 250 రూపాయలు ఖర్చవుతుంది. ఇది పూర్వకాలమునందు జరిగేది. ఈ జెట్ అనే చిన్నపైపును మనము ఇక్కడ తయారు చేసుకోలేకపోయాము. ఇప్పుడు కూడను కొన్ని వ్యాపారములలో మీరు గుర్తించవచ్చు. మన భారత దేశము లోపల మారుతీ కార్లు production చేస్తున్నారు. వాటిని assemble చేస్తున్నారుగాని parts అంతా విదేశమునకు చెందినవి. దాని హారన్ జపాన్ నుండి వస్తుంది. వారు సప్లై చేస్తున్నారు. ఈ మారుతీ కారు హారన్ మూడు నెలలలోనే అది శిథిలమై పోతున్నది. పని చేయుటంలేదు. కారణం ఏమిటి? జపాన్‌లో వారు హారన్ వుపయోగపెట్టిన వసరం లేదు. వారి వాతావరణము బట్టి ఆ హారన్ ఆవిధంగా production చేశారు. భారత దేశము యొక్క పరిస్థితి బట్టి, మనము అడుగడుగు హారన్ ఇవ్వటం ద్వారా మూడు నెలల లోపలనే పోతున్నది. ఈనాడు యీ international వ్యాపారములో యీ విధమైన అవస్థలు ఎన్నో జరుగుతున్నాయి. కనుక ఒక సామాను ఒక దేశము మరొక సామాను మరొక దేశము యీ విధముగా కల్తీ చేయుటము చేత ఒక విధమైన ప్రమాదము కూడా జరుగుతూ వుంటుంది. ఇది సరియైనది కాదు. ఏదైన ఒక పదార్థమును మనము వుత్పత్తి చేయాలంటే ఆ పదార్థమునకు సంబంధించిన అంగములు, వుపాంగములన్నియు మనకు మనమే తయారు చేసుకొనేటట్లుగా వుండాలి. అప్పుడే మనకు adjustment, understand చేసుకోటానికి అవకాశము వుంటుంది. ఇప్పుడు చూడండి car drive చేస్తుంటారు. accelerator ఒకడు ప్రెస్సు చేస్తుంటే ఏక్సిడెంటు అయిపోతుంది. కనుక accelerator, స్టీరింగు ఒకరి control లోనే వుండాలి. అప్పుడే కారు సరైన రీతిలో డ్రైవ్ చేయవచ్చు. ఈనాడు control ఒకరి చేతిలో వుంటున్నది. driving మరొకరి చేతిలో వుంటున్నది. అందువలన మన వ్యాపారములో చాలా కష్టములు, నష్టములు కడపటికి మూసివేయుటము జరుగుతున్నది. కనుక వ్యాపార విషయము లోపల కేవలము ఒక మేనేజ్‌మెంటు చెప్పినట్లే కాదు అనేక విధములైన విషయములను చక్కగా విచారణ చేసి తగిన రీతిలో గుర్తించి అర్థము చేసుకోవాలి.

మరికొన్ని విషయములు కూడా మీరు గుర్తించాలి. ఈ వ్యాపార సంబంధమైన విషయము లోపల మనము ఒక్కొక్క పదార్థము ఎంతవరకు దీనికి సరియైన విలువ అవుతుంది. ఒక పదార్థము మనము వుత్పత్తి చేశామంటే దీనికయ్యే ఖర్చు ఎంత? దానిపై profit ఎంత? దానిపై tax ఎంత.? ఈ విధమైన expenses అంతా తీసుకొని

దీనికి ఖర్చులు తీసుకుంటే అప్పుడు దానిపైన ఎంత profit వస్తుంది ఆ విషయమునే
చాణిక్యుడు అర్థశాస్త్రము లో చక్కగా బోధిస్తూ వచ్చాడు. వచ్చిన ఆదాయము లోపల
ఒకటి భాగము భవిష్యత్తుకు భద్రము చేయాలి. మూడు భాగములు ఆ ఫ్యాక్టరీ
production, collection, protection, direction కు వుపయోగ పెట్టాలి. ఇతే ఆ
నాటి పరిస్థితి లోపల చాలామంది లీడర్సుగా వుంటుంటారు. leaders అనగా ఎవరంటే
Tata, Birla, కిర్లోస్కర్ వీరంతా లీడర్సు. వీరు కూడను పూర్వము మేనేజర్సు. ఇప్పుడు
దండిగా ధనము సంపాయించటం చేత వీరంతా లీడర్సుగా తయారయ్యారు. ఈ లీడర్సు
చేసే శ్రద్ధ ఏవిధముగా వుంటుందో చక్కగా గుర్తించాలి. ఒక్కొక్క ఫ్యాక్టరీకి share
holders వుంటుంటారు. ఆ share holders లో అతను పదిలక్షలు ముందు పెట్టి
వుంటాడు. తన share మొదటి సంవత్సరము లోనే తాను తీసుకుంటాడు. తన ధనము
తనకు చిక్కాక తను factory మీదశ్రద్ధ వహించడు. కనుక ఆ ఫ్యాక్టరీస్ అలక్ష్యము
గా అశ్రద్ధగా మారిపోతున్నాయి. కనుక ఆ లీడర్సులో వున్న దుర్గుణమేమంటే మొ
ట్టమొదట తనమొత్తాన్ని తాను తీసుకోటానికి ప్రయత్నిస్తాడు. ఫ్యాక్టరీ అభివృద్ధిగాని
దీనిని సరియైన రీతిలో వ్యాప్తి గావించాలనిగాని ఆ విశాల భావము చాలావరకు వారిలో
లేదు. నాపెట్టుబడి నాకు వచ్చేసింది. తరువాత ఏమైనా అయిపోనీ. మూడు భాగములు
మేనేజర్సు ఆ విధముగానే వుంటారు. తద్వారానే ఆ ఫ్యాక్టరీస్ కొంత వరకు శిథిల
ము కావటానికి అవకాశమైపోయింది.

కానీ చాణిక్యుని తత్వము లోపల ఎప్పుడూ కూడను ఇలాకాదు. బ్లడ్డు
దుడ్డు rolle అవుతుంటేనే క్షేమంగా వుంటుంది. సర్వత్రా వ్యాపించినట్టైన ఆ ప్రదేశము
క్షేమంగా వుంటుంది. Blood ఏవిధముగా circulation కావాలో దుడ్డు అదేవిధము
గా circulation కావాలి. చాణిక్యుని అర్థశాస్త్రములో ఇది ప్రధానమైనది. కొంత వర
కు చాణిక్యుడు ఆ అర్థశాస్త్రము అభివృద్ధి గావించుకుంటూ రావటంచేత నందరాజు
లు ఆ రాజ్యముపైన బయలు దేరి చంద్రగుప్తుని ఓడించి అతనిని దేశ బహిష్కార
ణ గావించారు. చంద్రగుప్తుని రాజ్యములో చంద్రగుప్తుని సహాయముగా వుండే వాడు
చాణిక్యుడు. చంద్రగుప్తుడు ఓడిపోవటం చేత ఆ చాణిక్యునికి చాలా కష్టమైపో
యింది. ఇతను ఓడి పోవటానికి కారణమేమిటా యని ఆ కారణమును చక్కగా
పరిశీలన చేయటానికి ప్రయత్నించాడు. మారువేషము వేశాడు గూఢచారిగా
వేషము ధరించి దేశమంతా సంచరించాడు. చాణిక్యుని ఎవరూ గుర్తించుకోలేక
పోయారు. ఇతే ఆ కాలములో ఏవిధముగా వుండేదంటే గృహస్థ ధర్మము, ఎవ
రు అతిథి, అభ్యాగతి యింటికి వచ్చినప్పుడు వారిని ఆదరించి వారికి తగిన భో
జన సౌకర్యములు చూచి గౌరవించేవారు. ఒకనాడు ఒక యింటికి తానువెళ్లాడు
చాణిక్యుడు. ఒక వృద్ధురాలైన ఒక స్త్రీ లోపలికి ఆహ్వానించింది. ఈనాడు మీరు

106088906

మా యింటిలో భోజనము చేసి పొండి అని ప్రార్థించింది. ఆమెకు ఒక మనుమడు వుండేవాడు. ఆనాటి ఆచారము యేమంటే ఎవరైనా అతిథి వచ్చినప్పుడు వారు యింటివారితో కూర్చుని వారితో భుజించాలి. వచ్చిన వారిని వంటరిగా తిననటం గౌరవము కాదు. ఇంటివారు కూడను కూర్చోవాలి. అంతరార్థమేమనగా యింటివారికి బయటివారికి యిరువురికి సమానమైన భోజనము వడ్డించటము. అనేటువంటిది ధర్మము. ఇప్పుడు యేమి చేస్తారంటే బంధువులెవరైనా వచ్చినారంటే వారికి మాత్రమే స్పెషల్ చేసి పెడతారు. ఇంటివారు యేదో ఒకటి తింటారు. ఆనాటి ధర్మశాస్త్రమునకు యిది చాలా విరుద్ధమైనది. ఇరువురు సమానముగా భోజనము చేయాలి. ఆ వృద్ధురాలు వుడుకు వుడుకు దోశలు వేసింది. రెండు తెచ్చి యిరువురికి చెరొకటి వేసింది. మనుమడు ఏమి చేశాడు ఈ దోశలు మధ్యలో విరుచుకుని తింటూ వచ్చాడు. రెండవ దోశ తిరిగి మధ్యనుండి ప్రారంభము చేశాడు. ఆమెకు అనుకోకుండానే నోటినుండి వచ్చింది. ఏమిటిరా చంద్రగుప్తుని రాజ్య పరిపాలన వలె నీవు తింటున్నావు అంది. చూశాడు. ఏమి చంద్రగుప్తుని రాజ్య పరిపాలనము యీ పిల్లవాడు దోశ తినటానికి ఏమి సంబంధము ఇంకొక దోశ వేయటానికి వచ్చినప్పుడు తాను వినయముగా ప్రశ్నించాడు. అవ్వగారూ! చంద్రగుప్తుని రాజ్యపాలనకు, యీ కుర్రవాడు దోశ తినటానికి సంబంధము వుందా అన్నాడు. చంద్రగుప్తుడు ఓడిపోటానికి కారణాలు తెలుసా నీకు. అని అడిగింది వృద్ధురాలు. రాజ్యమునకు చుట్టూ సైన్యమును పెట్టి కాపాడకుండా కేవలం తన కేంద్రములో సైన్యము పెట్టుకొని కాపాడుకోవటం వలనే ఓడిపోయాడు. రాజ్యమును అన్ని వైపులా రక్షిస్తూ రావాలిగాని సైనికులు కేవలము capital లో పెట్టుకుంటే తాను ఏ విధముగా గెలుస్తాడు. అందరూ అందులో ప్రవేశించారు. చంద్రగుప్తుని ఓడించారు. అదే విధముగనే నా మనుమడు దోశ మధ్యనుండి తింటున్నాడు. చుట్టూ వున్న దానిని తినటానికి ప్రయత్నించటం లేదు. అలక్ష్యం చేస్తున్నాడు. ఒక్క దోశతో చాణక్యుడు ఎంతో అర్థాన్ని గ్రహించాడు. చాణక్యుని యొక్క తెలివి తేటలు. అతను కౌటిల్యుడు కూడను. చిన్న చిన్న విషయముల లోపల ఏది గుడ్ ఏది బ్యాడ్ ఏది సత్యము ఏది అసత్యము, ఏది అనుభవించవలసినది, ఏది విసర్జించవలసినది అని యీ విధముగా చక్కగా గుర్తిస్తూ వచ్చినటువంటి వాడు. ఈ విధముగా గాఢచారియై రాజ్యమంతా సంచరించి యీ చంద్రగుప్తుని అపజయమునకు కారణమేమిటో అన్నీ కనుకున్నాడు. దానికి తగిన పద్ధతులంతా చేసుకున్నాడు. ఎట్లైనా చంద్రగుప్తుని రాజుగా చేయాలి అని పట్టు పట్టాడు. కట్టకడపటికి తన సంకల్పము నెరవేర్చి చంద్రగుప్తుని రాజుగా చేశాడు.

అప్పటినుండి యీ అర్థశాస్త్రమును ఏ విధముగా వుపయోగించాలి. పంటలుగాని, పదార్థములుగాని ఏది వుత్పత్తి చేసినా భవిష్యత్తుకు అర్థభాగము

106088907

పెట్టాలి. క్షామము రావచ్చు. అప్పుడు పదార్థములను ఇతర దేశములనుండి మనము తెచ్చుకో కూడదు. మనము దాచిపెట్టిన దానిని ఈ క్షామ పరిస్థితిలో వుపయోగపెట్టాలి. మిగిలిన అర్థభాగము లోపల అర్థమును రాజ్యక్షేమమునకు వుపయోగపెట్టాలి. ఇంక కాలు భాగము దేశము యొక్క సంరక్షణకు వుపయోగపెట్టాలి. అనగా మిలట్రీ. ఈ విధముగా రాజ్యపాలనలో తగిన భద్రతను చూచుకోవాలని నిర్దేశించాడు. వ్యాపార సంబంధమైన దానిలో కూడను చక్కని ఆదర్శమునందిస్తూ వచ్చాడు. ఈనాటి బ్యాంకులు ఎట్లా వున్నాయంటే మనకు ఇచ్చేది 10%, వారు తీసుకునేది 15% మనము ఒక లక్ష రూపాయలు బ్యాంకులో పెట్టామంటే సంవత్సరమునకు 10% వడ్డీ ఇస్తారు. business వారు పోయి బ్యాంకులో అప్పు తీసుకుంటే వానినుండి 15% తీసుకుంటారు. చాణిక్యుడు ఆ పద్ధతి తప్పన్నాడు. ఒక నూరు రూపాయలు ఒక వ్యక్తికి అప్పు ఇవ్వటం, వాడు సంవత్సరమునకో, నెలనెలకో వడ్డీ చెల్లించనక్కర లేదు. పది సంవత్సరము లయ్యేటప్పటికి రెండు వందల రూపాయలు ఇచ్చేస్తే వడ్డీవద్దు అసలువద్దు. ఇచ్చిన బాకీ చెల్లిపోతుంది. ఈ విధమైన పద్ధతులు ప్రజలకు అనుకూలము. దీనితో ఒక చిన్న విషయాన్ని గుర్తించాలి. ఈ పది సంవత్సరముల లోపల ఈ నూరు రూపాయలు తీసుకున్న వ్యక్తి యేమరణిస్తే తిరిగి తన కుమారులు తీర్చనక్కర లేదు. దానితో ముగిసి పోవాలి. ఈనాడు అప్పు తీసుకున్న వాడు మరణిస్తే వాని ఇంటిపైన, వారి బిడ్డలపైన అంతా కూడను సవారి చేస్తారు. ఇది చాలా తప్పు అన్నాడు. ఇది కేవలము ఒక వ్యక్తికి సంబంధించినదిగాని వ్యక్తినుండి తీసుకున్న దానిని family కి యే మాత్రము connect చేయకూడదు అన్నాడు. చాణిక్యుడు అర్థశాస్త్రమును సరియైన రీతిలో వుపయోగపెడుతూ వచ్చాడు.

ఈనాడు అన్నీ తారుమారై పోతూ వస్తున్నాయి. మేనేజిమెంటు అనగా కేవలము మానవత్వాన్ని గుర్తించాలి. అదే మొట్టమొదట చెప్పాను. mind of man. నన్ను ఇతరులు బాధించినప్పుడు నేను ఏవిధంగా బాధపడతాను ఇతరులను బాధించినప్పుడు వారు కూడను ఆవిధముగా బాధపడతారు అనేది గుర్తించాలి. సమత్వాన్ని గుర్తించాలి. అదే mind of man. నాది నేను అని పెట్టుకున్నప్పుడు అది animal mind గావస్తుంది. అందరిలో వున్న మైండ్ తత్త్వము ఏకత్వముగా భావించాలి. మేనేజరు నిన్ను తిట్టాడంటే నీవు ఎంత కష్టపడతావు. నీవు ఇంకొక వర్కరును ఆవిధముగా తిడితే వాడు కూడను ఎంత కష్టపడతాడు అనేది మేనేజరు గుర్తించుకోవాలి. నేను మేనేజరును అనే అధికారము అక్కడ చలాయించరాదు. ఈ అధికారము వినియోగించుకోవాలంటే వర్కులో మాత్రమే వినియోగించుకోవాలి. వ్యక్తిపైన వినియోగించకూడదు. ఇది mind of man అని. అన్నింటియందు మొట్టమొదట ఒక్కదానిని గుర్తించుకుంటే అన్నీ కూడను సమన్వయమై పోతాయి. అదే ఆత్మతత్త్వము. ఆ ఆత్మతత్త్వము మనం గుర్తించుకుం

టి యివి అన్నీ కూడా అందులో ఏకమైపోతాయి. ఒక్కొక్క రూములో ఒక్కొక్క బల్బు వేస్తారు హాస్టలులో. ఒక్కొక్క రూముకు ఒక్కొక్క స్విచ్ వుంటుంది. కాని అన్నింటికి కలిపి ఒక main switch వుంటుంది. main switch off చేసి రూములో switch లు ఆన్ చేసినా బల్బులు వెలగవు. main switch ఆన్ చేసి రూములో స్విచ్ ని off చేసినా ఫరవాలేదు. అదేవిధము ఆత్మ అనేది main switch. దానిని మనం వదలి యింక మిగిలిన స్విచ్‌లను ఆన్ చేసినా లైటు రాదు. కనుక మొట్టమొదట మనము ఆత్మతత్వమును అర్థము చేసుకోవాలి. ప్రతి ఒక్కరియందు వుండినది అదియే. వేరువేరు గుణములు వేరువేరు వ్యక్తులయందు వుంటున్నాయి గానీ అందరియందు సమానముగా వున్నది అదే. ఆత్మతత్వమంటె ఏమిటి దానినే conscience. ఆ conscience తృప్తిలేకుండా ఏమి చేసినా ప్రయోజనము వుండదు. నీ దోషాన్ని గానీ, నీ మంచిని గాని అంగీకరించటము లేకపోవటము నీ conscience మీద ఆధారపడి వుంటుంది. నీ దోషాన్ని మూసిపెట్టి నీవు యితరులకు దోషము లేదని వాదించినప్పటికిని నీ conscience ఒప్పుకోదు. నీ conscience ఒప్పుకోకుండా మాత్రము నీవు ఎన్నివిధాల మూసిపెట్టినా లాభము లేదు. conscience అనేది ఎప్పుడూ సత్యాన్నే చెబుతుంది. అది పరులకు కాదు నీకే చెబుతుంది. అదే internal talk అనేది. అదే internal connection. దేహమునకు దేహము బాహ్యరీతిలో దూరముగ వుండవచ్చును. కాని అంతర సంబంధమైన connection ఎంత దూరములో వున్నగాని అది నిన్ను వదలిపెట్టదు.

దాని కాక చిన్న ఉదాహరణము. నీవు ఒక యింటిలో రూములో నివసిస్తున్నావు. ఆ రూములో ఎన్ని ఎలుకలు వుంటున్నాయో. ఎన్నో చీమలు వుంటున్నాయి. అన్నిరూములోనే వుంటున్నాయి. కాని నీవు పట్టించుకోవు. ప్రేమించవు. నీ ప్రక్కయింటిలో ఎంతోమంది వుంటుంటారు. వారిగురించి నీవు పట్టించుకోవు. నీ బిడ్డగాని లేక నీ కుమారుడో అమెరికాలో వుంటున్నాడు చాలా దూరం. వారినుండి ఒక వారం కవరు లేకుండాపోతే చాలా పరితపిస్తూ వుంటావు. కారణం ఏమిటి? అది అంతరసంబంధమైనది. అంతర సంబంధమైనది అవటంచేత దేహము ఎంతదూరములో వుండినప్పటికిని బంధము దగ్గర చేస్తుంది. కేవలము అంతర సంబంధమైన యీ విధమైన సంబంధమును కల్పించుకుంటుంది. బాహ్యసంబంధము ఏమాత్రము నీవు లక్ష్యము చేయవు. అదే ఇష్ట అయిష్టములపైన ఆధారపడి వుంటుంది. నీ ప్రక్కింటిలో ఎవరున్నారో లేదో అనేది కూడా నీవు అంత గుర్తించవు యిష్టంలేకపోతే. ఏదో ఒక బొంబాయిలో సినీమా యాక్టరు మనోజ్ కుమార్ ఎక్కడున్నాడంటె వాని ఎడ్రస్సు అంతా నీకు తెలుసు. కారణం ఏమిటి? అతనిపై వుండే అభిమానం చేత ఆ details అన్నీ నీవు తెలుసుకుంటున్నావు. నీ ప్రక్కయింటిలో సమీపములో వున్న వాని గురించి నీవు తెలుసుకోవు. ఇదే బహిర్ముఖముగా, అంతర్ముఖముగా connection వుండినప్పుడు

ఇది రెండు విధాలా అభివృద్ధిగాంచుతుంది. మీరు చిన్నపిల్లలు. మీకు బాగా తెలుసు. మీకు పెండ్లికాక పూర్వము మీ ప్రక్కయింటిలో ఒక అమ్మాయి వుందనుకోండి. ఆ అమ్మాయికి జబ్బు చేయవచ్చు. చాలా ప్రమాద పరిస్థితి కూడా సంభవించవచ్చు. ఇంటిలో వున్న వారంతా ఏడుస్తున్నా నీవు అది లక్ష్యం చేయవు. వాళ్లంతా ప్రక్కనే వుండి ఏడుస్తారు నాకు చాలా disturbance అని నీవు చాలా విసుక్కుంటావు. కాని కొంతకాలమైన తరువాత ఆ అమ్మాయే నీకు wife కావచ్చు. ఆ అమ్మాయి wife అయిన తరువాత ఆ అమ్మాయికి కొంచెం కడుపునొప్పి వచ్చిందంటే నీవు ఆఫీసుకు leave letter వ్రాసేస్తావు. ఇంతకు పూర్వం ఎంతో ప్రమాదస్థితి వచ్చినప్పుడు, ఇల్లంతా ఏడుస్తుంటే నవ్వు disturbance అనుకున్నావు. ఇప్పుడు చిన్న కడుపునొప్పి వస్తే నీవు ఎందుకు ఆఫీసుకు leave letter వ్రాయటం. హృదయాంతర సంబంధము ఏర్పడింది. ఇది మానసికంగా హృదయ సంబంధమైన సంబంధము. మానసికంగా ఆమె నా wife. ఆమె నా wife అనే మాత్ర పడేటప్పటికి హృదయము విశాలమవుతుంది. ఇక్కడ negative, positive రెండూ ఏకమైపోతున్నాయి.

అదే విధముగా business లోపల డ్రుక్కర్ negative ఇందు తీసుకుపోయాడు. ఈ negative business క్రమక్రమేణా క్షీణిస్తూ వచ్చింది. ఆ డ్రుక్కర్ తిరిగి ఇంకొక బుక్కు వ్రాస్తూ వచ్చాడు. అతనికి ఇంచుమించు 83 సంవత్సరములు. పూర్వము వ్రాసిన బుక్కు ఆనాటి పరిస్థితుల ప్రభావము పురస్కరించుకొని వ్రాసినది. ఇప్పుడు చాలా మార్చ రావాలని తానే గుర్తించాడు. Positive లేక negative ప్రయోజనము లేదు. Positive అంటే ఏమిటి? శ్రద్ధ. దేనిపైన శ్రద్ధ. ధనము సంపాయించటముపైన శ్రద్ధ. కాదు. కాదు. నా work పైన శ్రద్ధ. ఈనాడు work పైన శ్రద్ధ క్షీణించి పోవటము చేతనే ఫ్యాక్టరీస్ మూతపడిపోతున్నాయి. ఈ పదార్థముల యొక్క విలువ అధికము కావటానికి కారణము ఏమిటి? విద్యార్థులు చక్కగా గుర్తించాలి. జపాన్ లో వుండిన వ్యక్తులందరు వారికి దేశాభిమానము వుంది. తన దేశము యొక్క అభివృద్ధి తాను ప్రధానంగా చూచుకోవాలనే విశ్వాసము వుండాలి. చాలా తక్కువ జీతము. వారు జీతమును ఏమాత్రము లక్ష్యము చేయరు. జీతము తక్కువ వుండుట వలనే పదార్థముల విలువ కూడా తక్కువగా వుంటుంది. ఈ workers లో వుండిన ప్రాధాన్యత ఏమిటి? spirit of work. ఇది వారిలో చాలా అధికముగా వుంటుంది. work మనము బాగా చెయ్యాలి. అది ఘనత. ఈనాడు మన భారతదేశములో spirit of work క్షీణించింది. work తక్కువ చెయ్యాలి జీతము ఎక్కువ రావాలి. అందువలనే పదార్థముల విలువ అధికమైపోతూ వచ్చింది. మీరు ఎక్కడైనా పోయి watches కొనండి, ఇంకొక్కటైనా బావ్వలు తీసుకోండి జపాన్ లోనే చాలా cheap. ఎందుకోసం ఆ workers జీతం తక్కువ కనుక. ఈనాడు workers జీతం ఎక్కువ కావటం వలన పదార్థము విలువ కూడా

ఎక్కువైపోయింది. ఇంకొక విషయము గుర్తించాలి. నీకు నెలకు ఐదు వందల రూపాయలు జీతము వస్తున్నది. నీకింకా promotion కావాలి. నీకింకా జీతము increase చెయ్యాలి అని నీవు మొండి పడతావు.. ఆరు వందలు చేస్తారు. ఎక్కువ వచ్చిందని సంతోష పడుతున్నావేగాని నీ ప్రొడక్షన్ చేసిన పదార్థము విలువ పెరిగిపోతుంది. ఆ పదార్థము కొనాలంటె ఎక్కువ యివ్వవలసి వస్తుంది. తిరిగి ఐదు వందలే మిగులుతుంది. extra వచ్చిన నూరు రూపాయలు పదార్థముపై వినియోగించవలసి వస్తుంది. జీతము పెరిగిందని సంతోషిస్తున్నావుగాని ఆ పదార్థము పొందాలనుకున్నప్పుడు తిరిగి ఆ జీతము యివ్వవలసి వస్తుంది. అంత వరకు పోనక్కరలేదు. నీకు 500 రూపాయలు జీతము వచ్చినప్పుడు నీయింటి వారు బాడుగ రెండు వందలు తీసుకుంటున్నారు. నీకు ఆరు వందలైందంటె వారు యింకో నూరు ఎక్కిస్తారు. ఈవిధమైన balance మొదటి నుండి develop చేసుకుంటూ వచ్చేసింది. మొట్ట మొదట మనిషికి balance అత్యవసరము. నీకు knowledge వుందని విర్రవీగ వద్దు. knowledge కి తగిన పోషణ వుండినప్పుడే అది balance గా వుంటుంది.

మొట్టమొదటిది knowledge. అది top level లో వుంటుంది. knowledge ని మనము skill చెయ్యాలి. knowledge ని skill చేస్తే అప్పుడు balance గా వుంటుంది. కాని యీనాడు knowledge ని skill చేయటం లేదు kill చేస్తున్నారు. ఈ knowledge ని kill చేయటం వలన balance తప్పిపోతున్నది. ఈనాడు మీరు ఒక్క knowledge ని మాత్రమే మీరు ఆధారము చేసుకుంటున్నారు. Balance తప్పిపోతున్నది. ఇది మీరు గుర్తించటం లేదు. life అంతా balance పైనే వుంటున్నది. వ్యాపారములోగాని, మేనేజిమెంటులోగాని balance సరిగా వుండాలి. workers, market, transport, production, raw material, current, water యివన్నీ వేటికవి సరైన స్థితిలో వుందా అనే balance మీరు చక్కగా గుర్తించాలి. అన్నింటి యొక్క సమతను మనము భావించినప్పుడే మనము ఆశించిన ఫలితము లభిస్తుంది. ఈ విధముగా వ్యాపార సంబంధమైన విషయములో గాక మన జీవిత సంబంధమైన విషయములో కూడ యీ balance చాలా అత్యవసరము. మానవ జీవితములో అనేక కష్టములు, నష్టములు, దుఃఖములు, విచారములు సంభవిస్తూ వుంటాయి. అన్నిటికి ఒక విధమైన balance వుండాలి. ఒక్కని విషయములో ఆనందించటము, ఒక్కని విషయములో ఏడ్వటము యీ విధముగా వుంటుంటే మనలో balance పూర్తిగా క్షీణిస్తుంది. దుఃఖము సంభవించింది దుఃఖమునకు ఫలితము వుంటుందని కొంతవరకు దానిని నిగ్రహించాలి. ప్రపంచములో ఒక చోట మిట్ట వుంటె మరొక చోట పల్లము వుంటుంటాది. రెండింటి సమత్వము ఎప్పుడూ కూడను ఏకత్వముగా వుంటుంది. ఒకడు బావి త్రవ్వుతూ వుంటూ

డు. ఆ బావిని త్రవ్వుతున్నప్పుడు ఆ మట్టి అంతా గుట్టమాదిరి అవుతుంది. గుట్టకు ప్రక్కనే గుంత వుంటుంది. గుంటను చూచేవాడు క్రిందికి చూస్తాడు. గుట్టను చూచేవాడు పైకి చూస్తాడు. గుట్టను ఎక్కాలి. గుంత దిగాలి. ఇతే గుట్ట ఏమిటి, గుంత ఏమిటి? గుంత మట్టే గుట్ట మట్టి గుట్ట మట్టే గుంత మట్టి. ఆ గుట్ట మట్టి గుంతలో పోస్తే సమానమవుతుంది. ఇప్పుడు కొంత మంది దగ్గర డబ్బు దండిగా చేరింది. ఒకని దగ్గర దండిగా కోట్లు చేరిందంటే ఎక్కడో వాడు గుంత త్రవ్వాడు. గుంత లేక యింత చేరటానికి వీలు లేదు. ఆ గుట్ట మట్టి తీసి గుంతలను పూడ్చాలి. ఇది balance. ఈ విధమైన balance ఆధారము చేసుకుంటూ వచ్చాడు చాణిక్యుడు. ఆర్థిక శాస్త్రమునందు చాణిక్యశాస్త్రము గొప్పది.

నిత్య జీవితమునకు ధర్మ శాస్త్రము అత్యవసరము. అర్థ ధర్మములను రెండింటిని యేకము చేసినప్పుడు కామము పవిత్రముగా మారిపోతుంది. ఒక desire వచ్చింది. ఆ desire వచ్చిన తక్షణమే ఆచరణలో పెట్టకూడదు. ఇది ధర్మసంబంధమైనదా కాదా అని విచారించాలి. నా శక్తి ఏమిటి? దాని శక్తి ఏమిటి? దానికి నాకు సరైన సంబంధము కుదురుతుందా? చిన్న ఉదాహరణము తీసుకోండి. మీకు ఆ వయస్సులో పల హత్తుకునే సరైన example చెప్పినప్పుడే అర్థమవుతుంది. నీవు ఒక manager గా ఒక company కి వెడతావు. చదువుకున్నావు. manager గా వచ్చావు అంతే గాని నీ కుటుంబము బీద కుటుంబము. నీ కంపెనీ leader గా వుండిన అతనికి ఒక బిడ్డ వుంది. ఆ బిడ్డను నీవు పెండ్లి చేసుకోవాలని అనుకుంటావు. అప్పుడు నీ అర్థశాస్త్రమును విచారణ చెయ్యాలి. నా అర్థము ఏ స్థాయిలో వుంది. వాని అర్థము యే స్థాయిలో వుంది. దీనికి సంబంధము కుదురుతుందా లేదా? యిలాంటి వాటికి భ్రాంతి పెట్టుకోటం చాలా తప్పు. ఇక్కడ ధర్మమేర్పడుతుంది. ఈ విచారణ చేయకపోతే నీవు ఒక mad గా మారిపోతావు. mad కాదు bad గా కూడా మారిపోతావు. mangement కూడా పడిపోతుంది. కనుక అర్థాన్ని, ధర్మాన్ని చక్కగా విచారణ చేయకుండా నీ desire ను మాత్రమే కోరితే తప్పక నీ భవిష్యత్తుకే ప్రమాదము యేర్పడుతుంది. కనుక చిన్న చిన్న విషయములందు కూడా ఆనాడు ధర్మ శాస్త్రము, అర్థశాస్త్రము ఆనాడు ఆదర్శము నందించింది. ఇంకా మీరు మేనేజర్స్ కావలసిన వారు. జీతము నందు లక్ష్యము పెట్టుకోకండి. బ్యాంకను మనము సాధించాలి. Factory ని మనము అభివృద్ధి చేయాలి. ఇది యే విధంగా అభివృద్ధి చేయాలి అనే లక్ష్యము పెట్టుకుంటే తప్పక మీ భవిష్యత్తు కూడను అభివృద్ధి అవుతుంది. మొట్టమొదట appointment లో 1500 వస్తుంది అనుకోండి. BA pass చేసి MBA pass చేస్తే 1500 రూపాయలేనా అని compare చేసుకోవద్దు. మొదట నీవు చేరు. నీవు పనులంతా సంతృప్తికరంగా అందించు. అప్పుడే వారికి satisfaction అవుతుంది. నీ salary ఎక్కువ చేస్తారు. నీ desire ను సరియైన

మార్గములో ప్రవేశపెట్టాలి. ఈనాడు desires పెరిగిపోతున్నాయి. less luggage more comfort make travel a pleasure. desires ను తక్కువ చేసుకోటమే ఉత్తమ మార్గమని బోధిస్తుంది. ఈ విషయంలో workers కావాలి. work చేయాలి. అప్పుడే మీ విలువ కూడా అధికమైపోతుంది.

మీకందరికి తెలుసు జపాను వారు మొట్టమొదట అమెరికాలో అన్ని విధాలా సంబంధము పెట్టుకున్నారు. అన్ని విషయాలు అమెరికావారి దగ్గర నుండే నేర్చుకున్నారు. ఈనాడు అమెరికా వారిని మించి వుంటున్నారు. అమెరికా ఏడుస్తూ వుంటున్నది. నా శిష్యులే నాకు పోటీగా అయిపోతున్నారు కారణం ఏమిటి? అమెరికా వారికి అహంకారము వీరికి వినయము. ఈ humility వచ్చినప్పుడు ఆ work పైన concentrate చేస్తారు. అంతేకాదు spirit of work. వారు ఏదైనా work తీసుకున్నారంటే ఆ work పూర్తయ్యేదాకా రాత్రి ఏడు గంటలైనా యింటికి వెళ్లరు. మన వారు అలాకాదు. ఇంకా కాలు భాగము work వున్నా సరే 4-30 గంటలకు ఎక్కడిదక్కడ వదిలేసి యింటికి వెళ్లిపోతారు. మేనేజర్లు వచ్చేసి ఏమినాయనా బెల్ కొట్టారు'. లేదు సార్ It is my duty అంటారు. వాళ్ల duty ని చేస్తుంటారు. అది పూర్తి చేసినప్పుడే వాళ్లకు self satisfaction. అదే తృప్తి. కనుక self satisfaction కావాలి. confidence అంటున్నారు. ఆత్మతృప్తి అంటున్నారు. ఈ confidence ఎక్కడ నుండి వచ్చింది. ఈ confidence consciousness నుండి వచ్చింది. conscience అనేది నీలోపల వుంటుంది. consciousness is every where. సర్వత్రా వుంటున్నది. సర్వత్రా వుండిన యీ consciousness ను నీలో కొంత వరకు యిముడ్చుకున్నావు. నీలో యిముడ్చుకున్న యీ conscience ను సర్వత్రా వున్నటువంటి consciousness లో ఏకం చేయాలి. ఈ విధంగా ఏకం చేయటానికి ఏమి చేయాలి? sports కోసమని బెలూన్లు అంతా వూదుతుంటారు. ఊది దానిని బాగా కట్టివేశాము. కానీ సర్వత్ర వుండిన air యీ బెలూన్ లో వుంది. కాని సర్వత్రా వున్న air లోపల యీ బెలూన్ లో వున్న air చేరటానికి వీలు లేదు. ఇది ప్రత్యేకంగా నిలచిపోతుంది. సర్వత్రా వుండి స్వేచ్ఛగా సంచరించే air, consciousness. ఈ బెలూన్ లో కట్టివేయబడిన air conscience. ఈ conscience అనేది consciousness లో ఎప్పుడు చేరుతుంది? ఈ బెలూన్ వూది, వూది, వూదేటప్పటికి ఒకసారి burst అయిపోతుంది. ఈ burst అయ్యేటప్పటికి సర్వత్రా వున్న air లో యీ బెలూన్ లో వున్న air కూడా కలసిపోతుంది. కనుక యీ బెలూన్ లో వున్న హృదయాన్ని విశాలం విశాలం చేసుకుంటూ పోతే యిది కట్టకడపటికి భిన్నత్వమనేది పోయి ఏకత్వమనేది ఏర్పడుతుంది. కనుక యీ consciousness లోపల మీలో వున్న conscience చేర్చాలి. ఇదికూడా మూడు స్థాయిలు. conscious, conscience, consciousness. conscious అనేది through senses. conscience అనేది through heart.

106088913

కనుక ఆ senses నుండి heart కు పోవాలి. కనుక నీవు నీ heart ను పెద్దదిగా చేసు
కుంటే అది జబ్బు అయిపోతుంది. Heart enlargement అంటారు. అది కాదు.
physical heart కాదు. spiritual heart. ఆ spiritual heart ను విశాలం
చేసుకోవాలంటే అంతా ఒక్కటే అనే ఏకత్వానికి రావాలి. ఆకలి నాకూ ఒకటే నీకూ ఒకటే.
నా ఆకలికి నేను రెండు చపాతీలు తినవచ్చు. నీ ఆకలికి నీవు అయిదు ఇడ్లీలు తినవచ్చు
ఇంకొకరు అతని ఆకలికి అరకిలో rice తినవచ్చు. అన్నము వేరు ఆకలొక్కటే. అన్నిరు
అందరియందు వున్న సమత్వాన్ని మనం తీసుకోవాలి. వ్యక్తులు వేరు వేరుగా వుండవచ్చు
pain గాని pleasure గాని అందరికి ఒక్కటే. ఒకరు control చేసుకోలేక పోవచ్చు.
ఒకరు control చేసుకోవచ్చు. అది వారి వారి will power పైన ఆధారపడి వుంటుంది.
కాని pain and pleasure ఒక్కటే. ఇంతే pain లేకుండా pleasure, pleasure
లేకుండా pain వుండటానికి వీలు లేదు. ఈ రెండు ఒకదానికొకటి చేరి వుంటాయి.
దీనికొక చిన్న ఉదాహరణము. నీడలోనే ఎండ వుంది. ఎండలోనే నీడ వుంది. ఇది మీ
రు అంగీకరించక తప్పదు. ఒక చెట్టుపైన సూర్యుడు పడ్డాడు. ఆ చెట్టు నీడలో కొంత
మేర నీడ వున్నది. కొంత మేర ఎండ వుంటున్నది. ఈ shade కు కారణం ఏమిటి?
పైనున్న ఎండనే కారణం. అక్కడ ఎండ వున్నది అని తెలుసుకోటానికి కారణం ఏమిటి?
ప్రక్కనున్న shade కారణం. కాబట్టి ఎండను shadow గుర్తింపచేస్తున్నది. ఎండ
నీడలు రెండును ఒకదానికొకటి సంబంధము. అదే విధముగా మనకు pain and
pleasure రెండు సంబంధమున్నవే. pain లో pleasure వుంది. pleasure లో
pain వుంది. అసలు pain లేక pleasure రాదు.

దీనికొక చిన్న ఉదాహరణ. నీ కడుపులో నొప్పి వచ్చింది. డాక్టరు వచ్చిన తక్షణ
మే ఆపరేషన్ చేయాలంటాడు. కత్తి తీసుకుంటాడు. నీ కడుపును కోసేస్తాడు దోసకాయ కోసి
నట్లు. కాని ఆ కోయటం చేత నీ నొప్పి నివారణ అవుతుంది. ఇక్కడ మీరు చక్కగా గుర్తించాలి.
పుట్టిన pain పోవాలంటే పెట్టిన pain ను అనుభవించాలి. నీ కడుపు నొప్పి పుట్టిన pain.
డాక్టరు కోసినది పెట్టిన pain. డాక్టరు పెట్టిన pain నీవు అనుభవిస్తేనే నీలో పుట్టిన
pain నివారణవుతుంది. కనుకనే ఒకదానికొకటి సన్నిహిత సంబంధ బాంధవ్యము వుం
టున్నది. కనుక వ్యాపార సంబంధమైన మేనేజ్‌మెంటులో కూడా యిదే విధమైన విషయాలు
మనము చక్కగా plan వేసుకుంటూ పోవాలి. ఈ planning కంతా ఒక ఆత్మతత్వము
Awareness of atma దీనిని చక్కగా మనం గుర్తించుకుంటే చాలు. దీనిని మన పూ
ర్వీకులు ఎలా అనుభవించారు! వారు ఎన్ని బాధలకో గురియైనారు. సత్యంకోసమని హరి
శ్చంద్రుడు ఎన్ని బాధలు పడ్డాడు. కట్టకడపటికి భార్యాబిడ్డలను కూడా అమ్ముకున్నాడు.
కాటి కాపరిగా తాను జీవిస్తూ వచ్చాడు. ఒకనాడు కాటికాపరిగా పని చేస్తున్నాడు. ఒక
కోటీశ్వరుడు మరణించాడు. కోటీశ్వరుడైతే వానిని కొంపలో పెట్టుకుంటారా వీలు

కాదు చచ్చిన తరువాత. కొన్ని వందల మంది శ్మశానానికి తీసుకు వచ్చారు. అతని స్నానం అదీ. కావలసినంత మంది వచ్చారు. అక్కడ పెట్టారు. అగ్ని పెట్టారు. వెళ్ళిపోయారు. ఇక్కడ పాపం హరిశ్చంద్రుడు. చక్రవర్తి. ఏనాడూ యిటువంటి దృశ్యము చూడలేదు. క్రింద పడిపోయిన కలపనంతా ఎత్తి వేస్తున్నాడు పాపం. ఆ శవం పూర్తిగా కాలిపోవాలి. తర్వాత ఒక పెద్ద కఱ్ఱ పెడతారు శవం పైన. ఎందువల్లనంటే Spinal Chord అంతా నిప్పు తగులతో లేచి కూర్చుంటుంది యీ శవం. కనుక అది లేవకుండా వుండటానికే పెద్ద కఱ్ఱ పెడతారు. ఈ వచ్చినవారంతా పెద్దషాహు కార్లు కదా! ఏమిటి యీ పెద్ద కఱ్ఱ వాని గుండెపైన పెట్టటున్నారు తీసివేయండన్నారు. కాసేపయ్యేసరికి అది లేచి కూర్చుంది. చూశాడు పాపం తిరిగి యితను మేల్కొన్నాడు ప్రాణం వచ్చింది. తిరిగి పడిపోయింది. అప్పుడు హరిశ్చంద్రుడు అనుకున్నాడు

మాయామేయ జగంబె నిత్యమని సంభావించి మోహంబునన్
నా యిల్లాలని నా కుమారుడని ప్రాణంబుండు నందాక ఎం
తో యల్లాడిన యీ శరీరము పుడింటం కట్టెలన్ గాలుచో
ఆ యిల్లాలును రాదు పుత్రుడును తోడై రాడు తప్పింపగన్.

అని ఎంతో చింతించాడు. ఈ సత్యాన్ని గుర్తించాడు హరిశ్చంద్రుడు. ఎప్పటికైనా తప్పునది కాదు. కోటీశ్వరుడు కాదు కూటికి పేద కాదు. నా జీవితమూ అంతే అనుకున్నాడు. ఈ సత్యాన్ని గుర్తించుకోకుండా ఎలాంటి వారు ఎన్ని రకములైన ఆదర్శాలు ఆచరిస్తూ వచ్చారు. అదే హరిశ్చంద్రుడు చేసిన పని. ఎంతమంది ఆదర్శంగా తీసుకుంటున్నారు. వారు కాశీకి పోతున్నారు రాజ్యాన్ని అంతా వదిలిపెట్టి. కారణమేమిటి? విశ్వామిత్రుని అప్పు చెల్లించటం కోసం. చంద్రమతి వెనుకనే వస్తోంది పాపం. ఇంక యీ నక్షత్రకుడు వుంటున్నాడు. వాడు మాటిమాటికి హింసిస్తున్నాడు. ఇంకా ఎప్పుడిస్తారు యింకా ఎప్పుడిస్తారని. అప్పుడు భార్య చెబుతుంది. ఒకరికొకరు సన్నిహిత సంబంధ బాంధవ్యముతో వుండేవారు. ఈ దుఃఖ సముద్రములో మనం పడ్డాము. ఎదురీదితే గట్టు చేరుతాము. అలసిపోతే మునిగిపోతాము. మనం యీదివెడితే గట్టు చేరతాము. దీనిని సాధిస్తాము. అలసిపోతే మునిగిపోతాము. మనం యీదాలి. ఒకరికొకరు యీ ధైర్యం అనేదానిని అందించటంచేతనే హరిశ్చంద్రుడంత సత్యాన్ని పాటిస్తూ వచ్చాడు. కనుక ఒకరికొకరు ధైర్యాన్ని యిచ్చే సలహాలు నేర్చుకోవాలి. ఇవన్నీ కూడా యితిహాసం.

జాబాలి కూడా వాదించాడు రామునితో: రామా! నీవు పిచ్చివాడవు. దశరథుడిచిన మాటను దశరథుడు తక్కించుకోవాలి గాని నీవెందుకు యీ విధంగా చేస్తున్నావు. ఈ ఇక్ష్వాకుల వంశములో ఆడిన మాట తప్పరాదు. తండ్రి తప్పినా, నేను తప్పినా యిద్దరం ఒకటే. మా కులం ఒకటే. కులానికి ఎలాంటి అపకీర్తి రాకూడదు. మా వంశానికి ఏవిధమైన కళంకం తెప్పించకూడదు. ఎవరు తప్పినా నా యొక్క వంశమునకు వస్తుంది.

106088915

అపకీర్తి. కనుక ఆ వంశములో పుట్టినందుకు నేను యిది కాపాడాలి అన్నాడు.

కులములో ఒకండు గుణవంతుడుండిన
కులము వెలయు వాని గుణము వెలయు
వెలయు వనములోన మలయజంబున్నట్లు.

ఒక పెద్ద అడవిలో మంచి జాస్మిన్ ట్రీ వుంటే ఆ అడవికంతా మంచి సువాసన అందిస్తుంది. అదే రీతిగా కులములో ఒక వ్యక్తి మంచి గుణవంతుడుంటే ఆ కులానికంతా మంచి మంచిపేరు వస్తుంది. ఆ కులములో ఒక చెడ్డవాడు వుంటే ఆ కులానికంతా చెడ్డపేరు వస్తుంది. రాక్షస కులములో పుట్టాడు ప్రహ్లాదుడు. కాని అడవిలో మల్లెతీగ వలె వుంటున్నాడు కనుకనే ప్రహ్లాదుని యొక్క మనుమడు భగవంతుని యొక్క అనుగ్రహానికి పాత్రుడయ్యాడు. అతనే బలిచక్రవర్తి. బలిచక్రవర్తికి భగవంతుడే వచ్చి మోక్షాన్ని ప్రసాదించాడు. కనుక కులములో ఒక్క గుణవంతుడున్నచాలు వాని కులమునకే మంచి పేరు. చెడ్డ పేరును తెచ్చుకోకూడదు. మూడు నెలలుగాని మూడు సంవత్సరములుగాని కాలేజిలో మంచిపేరు తెచ్చుకోవాలి. అలాంటి పిల్లవాడు యీ కాలేజిని వదలిపోరాదని అందరికి ఒక విధమైన feeling రావాలి. అది లేకుండా కాలేజినుండి వీడెప్పుడు పోతాడా అనే feeling రాకూడదు.

అలానే మనం మేనేజరుగా వున్నామంటే workersకి అంతా వీడు ఎప్పుడు వెళ్ళిపోతాడా అనే భావము రాకూడదు. workers పైన సరియైన ప్రమాణాలు మనం వినియోగించినప్పుడు workers అంతా యీ మేనేజరు పోకూడదని ప్రతిమాట అక్కడే వుంచుకుంటారు. ధనముపైన గాని, salaries పైనగాని, ఇంక్రిమెంటుపైన గాని, income పైనగాని మీరు యేవిధమైన ఆలోచన పెట్టుకోరాదు. work work work ని బట్టి ఆ యజమానికే ఒక విధమైన భావం బయలుదేరుతుంది. ఈనాడు భారత దేశంలో యీ weakness ఎక్కువైపోయింది. పని చేసేది తక్కువ. జీతము అడిగేది ఎక్కువ. ఎంత యిస్తున్నాగాని యింకా యివ్వమని ప్రతి సంవత్సరము strike చేలరోస్ పెరిగే కొలది పదార్థముల ధరలు పెరిగిపోతున్నాయి. ఇంక prices ఏవిధముగా down అవుతాయి. కొనటానికి వీల్లేదు. ఈ salary తగ్గితేనే గాని price తగ్గిపోదు. ఇది businessలో చాలా ప్రధానమైన విషయము. సరియైన స్థితిలో balance గా రావాలి. profit and loss యీ రెండింటి యొక్క సమన్వయాన్ని మనము చూసుకోవాలి. ఎక్కువ profit వచ్చిందంటే మన సంస్థలో యేదో ద్రోహము జరిగింది అని విచారణ చేయాలి. కాని యీనాడు ఆ విధంగా ఆలోచన చేయటం లేదు. profit ఎక్కువ వచ్చిందంటే ఆహా అని మీకు యింక్రిమెంటు యిస్తారు. బిడ్డను పురి కొల్పుతున్నారే గాని మంచిని పురికొల్పటం లేదు. ఈనాడు చెడ్డే చాలా attractiveగా వుంది. సత్యము, మంచి వెతికినా కనుపించటం లేదు. ఏదో పిచ్చి పిచ్చి మాటలతో

కాలాన్ని వ్యర్థం చేస్తే ఆహా! వాడు నాతో చక్కగా మాట్లాడాడు అని ఆ మాటలకంతా ఎక్కువ విలువనిస్తావు.

పవిత్రమైన బ్రహ్మ ముహూర్తములో సుప్రభాతం చెప్పాలంటే ఎందుకు సుప్రభాతం చెప్పాలి ఒక ప్రశ్న. ఇది కేవలం ఎన్ని జన్మల ధర్మమో యీ పదాలు రావటం. సుప్రభాతమంటే ఏమిటి తనలో వున్న దైవత్వమును తాను మేలుకొల్పటమే. తనలో వున్న మంచి తాను మేలుకొల్పటమే. బ్రహ్మ ముహూర్తములోపల అనేక సద్భావములు వస్తాయి. కేవలము సోమరిపోతులకే యిలాంటి భావము. మానవత్వము మేల్కొలపాలంటే ఆ బ్రహ్మ ముహూర్తము లోపల పవిత్రమైన నాభినుంచి యీ ప్రణవ తత్వము వలన ఎంతైనా ఆత్మతత్వము మేల్కొంటుంది. అలాంటి బ్రహ్మ ముహూర్తము చాలా అరుదు. బ్రహ్మ ముహూర్తములో మనలో వున్న spirit మనం మేల్కొపాలి. ఆ పలుకు సార్థకమవుతుంది. భావము సార్థకమవుతుంది. హృదయము పరిశుద్ధమైపోతుంది. అప్పుడే తెల్లవారి పని చేసే వారికి చాలా వుల్లాసముగా వుంటుంది. ఈ సుప్రభాతము కోసము లేవవలసి వచ్చిందే అని వారు గొణుక్కుంటూ గొణుక్కుంటూ వుంటే ఆనాడంతా ఏడ్చుకుంటూనే జీవితము గడపవలసి వస్తుంది. ఈనాడు పరిస్థితి ఎలా వుందంటే మీకు బాగా తెలుసు. ఇంటిలో లేచేటప్పటికి తల్లితండ్రులు పోట్లాడుకుంటారు. పిల్లలు లేచేటప్పటికి తిట్టుకుంటూ వుంటారు తల్లితండ్రులు. ఆ తిట్టుకుంటూ లేచే తల్లితండ్రుల పిల్లలు కొట్టుకుంటూ లేస్తారు. చూచారా! తిట్టుకుంటూ వుండే తల్లితండ్రులకు కొట్టుకుంటూ వుండే పిల్లలు పుడతారు. ఇది దీనిలో అంతరార్థము. మహాభారతము లోపల సుభద్ర గర్భములో అభిమన్యుడు వుంటున్నాడు. ఆమె ఉపశాంతి నిమిత్తమై అర్జునుడు పద్మవ్యూహాన్ని గురించి చెబుతున్నాడు. ఆమె వింటూ వింటూ నిద్రపోయింది. కాని ఆ లోపల వున్న బిడ్డ ఊ కొడుతూ వున్నది. తక్షణమే వచ్చాడు కృష్ణుడు. అర్జునా! నీవు పద్మవ్యూహాన్ని గురించి ఎవరికి చెబుతున్నావు. సుభద్రకు చెబుతున్నావా కాదు కాదు లోపల వున్న శిశువు వింటున్నాడు. నీవు చెప్పకూడదు. పద్మవ్యూహంలో ప్రవేశించటం వరకూ చెప్పాడు కృష్ణుడు వచ్చి అడ్డం చేసేటప్పటికి వెలుపలకు వచ్చే విషయం తెలియలేదు. అభిమన్యుడు పద్మవ్యూహంలోకి వెళ్ళాడు గాని ఎట్లా రావాలో తెలియలేదు. చనిపోయాడు. లోపల వున్న బిడ్డ కూడా యీ విషయాలు శ్రవణం చేస్తున్నాడు. కనుక మన హృదయంలో వున్న తత్వము ప్రతిదానిని వింటుంది. ఇదే ఆత్మసాక్షి అంటారు. అన్నీ వింటూ వుంటుంది. యద్భావం తద్భవతి. మనము ఎలాంటి భావముతో చేస్తామో అలాంటి ఫలితమే మనకు చిక్కుతుంది. మంచి భావముతో పవిత్రమైన భావముతో మనము చెయ్యాలి. సంస్కృతములో మీరు విన్నారు యద్భావం తద్భవతి అని. దీనిని చైనా వారు అనుభవిస్తూ వచ్చారు. వారు కమ్యూనిస్టులు. Think of the man so is the man. కమ్యూనిస్టులు కూడను యద్భావం తద్భవతి అని చెప్పుకున్నారు. కనుక మంచి భావములతో లేచినప్పుడు మంచి దినముగా మనము గడుపు

తాము. లేకపోతే ఆనాడు తిట్టించుకోటమో, దుర్భాషలో మనకు వస్తూవుంటాయి. లేచిన తక్షణమే పరిశుద్ధమైన భావముతో భగవత్ప్రార్థన చేయుటం అత్యవసరము. తన conscience ను తాను మేలుకొలపాలి. అప్పుడే అన్నివిధములా ఆనందము అనుభవిస్తాము.

విద్యార్థులందరు కూడను మన work మనం చెయ్యాలి. మన బాధ్యత మనం అనుభవించాలి. మన శ్రమ శిక్షణ మనం అనుభవించాలి. యీ విషయములు మీరు గుర్తించాలి. నేర్చుకోవచ్చును. సాయిబాబా వ్యాపారము గురించి, మేనేజిమెంటు గురించి చెబుతున్నారు చాలాసారపాటు. ఒక్క మేనేజిమెంటు కాదు నైతిక, భౌతిక, ధార్మిక ఆధ్యాత్మిక, కర్షక అన్ని సంగతులు స్వామికి తెలుసు. అదే divinity. ఇంజనీరింగులో చాలా ప్రావీణ్యత వుంది. మీరు చూస్తున్నారు. ఎక్కడా gap లేదు. నేను అన్ని యిల్లాయిల్లా చేయమని జోగారావుకి యిచ్చాను. అదంతా స్వామి చేసింది. ఎంత సిమెంటు వేశారు ఎంత మెటలు వేయాలి ఎన్నింటికి ఎన్ని కలపాలి యివన్నీ స్వయంగా చూడటం. ఏమైనా జబ్బు చేస్తే, ఫలాని ఔషధము వేయమని నేను అలేరజాను చెబుతాను. స్వామికి మందుల సంగతి ఎల్లా తెలుసని అనుకుంటాడు. మొన్న మధ్యాన్నం రెండు గంటలు. పాపం క్రింద తూగుతున్నాడు ఖయూరోదాస్. అలేరజాను పిలుచుకు రమ్మన్నాను. తక్షణమే రమ్మనిన మాటప్పటికి పాపం నిద్రపోతున్నాడు పైజమా వేసుకుని. ఒక చొక్కా వేసి మాదిరిలా వచ్చాడు స్వామి కేమైందోనని భయపడ్డాడు. చాలా మంచివాడు. కుమార్ తల్లికి heart-attack వచ్చింది నేను తక్షణమే పోయి ఫలాని యింజక్షను చేయమన్నాను. అక్కడపోయి చూస్తే no పల్స్. ఏమిటి పల్సు లేదు ఏమీ లేదు పడిపోయింది. ఈ యింజక్షను మన దగ్గర లేదే అన్నాడు. నీ bag లో వెతుకు చిక్కుతుంది అన్నాను. ఎందుకంటే రెండు గంటల సమయములో ఆస్పత్రికి పోవటానికి వీలు లేదు. వెతికాడు. పైనే చిక్కింది. తక్షణమే ఆ యింజక్షను యిచ్చాడు. ఆ డాక్టరుకే చాలా ఆశ్చర్యము. ఈ మందుల్లో కూడా నేను [illegible]. దానికి యిప్పుడు అలేరజా సాయిరాం మెడిసిన్ అని పేరుపెట్టాడు. అర్థము సోడా బైకార్బనేట్, సగము మెగ్నసల్ఫ్ రెండూ కలిపివేస్తే పూర్తి గ్యాస్ పోతుంది. ఆశ్చర్యము వేస్తుంది స్వామికి ఎలా తెలుసని.

ఒక్క మందుల విషయమే కాదు. education, యింజనీరింగు, law ఏదైనా కాని అన్నీ స్వామికి తెలుసు. ఒక్క ఆధ్యాత్మిక తత్వమే స్వామికి తెలుసు అంటారు. నేను ఆధ్యాత్మికవేత్తనే కాను. ఇంజనీరింగ్ కాని, మెడిసిన్ కాని, ఆధ్యాత్మికము గాని నేను యేనాడు ఒక్క బుక్ చదవలేదు. వాళ్ళంతా చూస్తుంటారు. రాధాకృష్ణ వాళ్ళంతా చూస్తారు. ఒక్క సనాతన సారథి మాటుకు తీసుకు వస్తే చూస్తాను. అది కూడా ఎందుకు చూస్తానంటె మన నరసింహన్ తప్పులు వ్రాస్తూ వుంటాడు. ఆ తప్పులు చెప్పేకోసం ఆ పుస్తకం చూస్తాను. ఇంక యే బుక్ ముట్టను. చాలమందికి చెబుతాను బుక్కులు పిచ్చి నీకెందు కొచ్చింది? దానిని చదివేకొలది confusion అయిపోతుంది. వుండే భావాలంతా చెదిరి

106088918

పోతుంది. ఎవరి బెడ్ రూములో ఎక్కువ పుస్తకాలుంటాయో వారికి బుద్ధి తగ్గి రోగమెక్కువ అని తెలుస్తుంది. ఐతే విద్యార్థి చదువ వలసిందే. చదవటానికే వచ్చారు మీరు. కనుక ఆధ్యాత్మికములో మాత్రమే కాకుండా అన్నింటిలో master. అదే Dignity. దానిలో వున్న ప్రధానమైన ప్రాణ సూత్రాలను కూడా గుర్తించాలి. మీకు చెప్పాను ఇంతకు ముందు. ఈ కోర్సలేటరు లోపల జర్రీథైరు అది. స్వామి ఎప్పుడూ చూడలేదు. పెట్రోలు పోయి బండును ఉపయోగిస్తారు. అది చాలా important. ప్రతి విషయం కోరుకుకాక ఇంకో విషయంగాని తెలుసుకొని వుండాలి. కనుక మీరు కేవలం ఏదో యీ ఆధ్యాత్మిక విషయమే కాకుండా general విషయంలో కూడా మీరు తగిన జాగ్రత్త వహించాలి.

విద్యార్థులారా! మన సంస్థలో వున్న నిబంధనలు ఒక శక్తి గలిగిన ఉత్తమమైనటువంటివేగాని నిరుపయోగంగా నిర్మించినవి కావు. వాటిని చక్కగా పాటించిన వారికి భవిష్యత్తులో దాని విలువ మీకు తెలుస్తుంది. తాత్కాలికంగా మీయొక్క సుఖముకోసం మీరు వాటిని విసర్జిస్తే భవిష్యత్తులో మీరు చాలా బాధపడవలసి వస్తుంది. హాస్టలు యందుగాని, మందిరమునందుగాని ఇంకెక్కడైనాగాని మీయొక్క క్రమశిక్షణను చక్కగా పోషిస్తూ రండి. క్రమశిక్షణ లేకపోతే మానవత్వమే క్షీణించి పోతుంది. కనుక డిసిప్లిన్ను బాధతోనైనా పాటిస్తే తర్వాత ఎంతో సుఖాన్ని అనుభవిస్తారు. మొట్టమొదట పిల్లవానికి తల్లి అన్నం పెట్టినప్పుడు అంతా ఉమ్మివేస్తూ వుంటాడు. కాని తల్లి వదలిపెట్టదు. బలవంతముగానైనా తినిపిస్తుంది. తరువాత వాడు ముద్దలు ముద్దలు మింగేస్తాడు. ఆ అభ్యాసము కనుక చేయకుండా పోతే వాడు జీవితాన్ని ఏవిధంగా చూడగలడు. కనుక క్రమశిక్షణను మీరు బాధతోనైనా సరే తప్పనిసరిగా నేను సుప్రభాతానికి పోవాలి, తప్పనిసరిగా ఝంకారమునకు పోవాలి, తప్పనిసరిగా భజనకు పోవాలి అని కఠినముగా చెప్పటములో భవిష్యత్తులో మీరు ఆనందాన్ని అనుభవిస్తారు. లేకపోతే మీరు జీవితమంతా కూడా దున్నపోతు జీవితముగా గడచిపోతుంది. కేవలం మానవత్వమే వుండదు అక్కడ. దున్నపోతు అంటే మీకు తెలుసు కదా! ఎంత వర్షము కురుస్తున్నా అది తోకకూడా అల్లాడించదు. అంత insensitive అది. అదే ఆవుకనుక అయితే తక్షణం పరుగెత్తి పోతుంది. కనుక పవిత్రమైన గోవులుగా జీవించాలిగాని దున్నపోతులుగా జీవించకూడదు.

మూడు దినములనుండి నేను ఒక కప్పు buttermilk మాత్రమే తీసుకుంటున్నాను. ఏదో శరీరానికి బాధలు వస్తూవుంటాయి. పోతూ వుంటాయి దానివల్ల కారుణ్యానంద పోవద్దని అన్నాడు. వెళ్లక పోవటం భావ్యము కాదు. పిల్లలకి మాట ఇచ్చాను, వారు చాలా బాధపడతారు. స్వామి యొక్క ప్రతిజ్ఞ కాని, పనులుగాని తుచ తప్పకుండా నడుచుకుంటూ వస్తుంటారు. స్వామి బయలుదేరేముందు రాధాకృష్ణ buttermilk ఇచ్చాడు. స్వామి కాలేజిలో చదివే వారు పాటించినా

పాటించక పోయినా ఇచ్చిన మాటను దక్కించుకొనేటానికి ప్రయత్నం చేయాలి అది నేర్చుకోవాలి మొట్టమొదట. నా కార్యక్రమము ఏ ఒక్కటి కూడ నేను తప్పను. ఒకసారి నేను రాజమండ్రిలో ఒక ప్రోగ్రాము ఇచ్చాను. అక్కడకు సరిగ్గా వెళ్ళాను. అప్పుడు ఈ బ్రిడ్జి లేదు. పడవలో పోవాలి. ఆ బోటులో పోయేటప్పుడు గోదావరి బ్రిడ్జి చాలా పైకి ప్రవహిస్తోంది. రైల్వే బ్రిడ్జి తాకుతుంది. బోటు పోవాలంటే బ్రిడ్జి క్రిందుగా పోవాలి. అక్కడికి కలెక్టరు, S.P. అంతా వచ్చేశారు. బోటు మీద రావటానికి వీలు లేదని. నేను తొమ్మిది గంటలకు అక్కడకు పోయి ఇల్లు open చేయాలి. రామకృష్ణ అని I.C.S officer. వుండే వాడు. వారి ఇల్లు open చెయ్యాలి. అప్పుడు నేను చెప్పాను. తొమ్మిది గంటలకు నేను అక్కడికి పోయి చేరాలి. చాలా dangerగా వుంది. ఎవరి పడవలు పోవటానికి వీలు లేకుండా నీళ్ళు సుళ్ళు తిరిగి పోతుంది అన్నారు. అప్పుడు మద్రాసు ఆంధ్ర ఒకే రాష్ట్రముగా వుండేది. అప్పుడు హనుమంతరావు ట్రాన్స్‌పోర్టు కమీషనరుగా వుండే వాడు. ట్రాన్స్‌పోర్టు మినిష్టరు గోపాలరెడ్డి. అందరూ స్వామితో వెళ్ళాలి. అక్కడ వారు చెప్పారు ఏదైనా గ్యారంటీ ఇవ్వాలి అన్నారు. మేము చెప్పాము. కలెక్టరు గారు మేము ఇవకుండా వెడుతున్నాము ఏమి జరిగినా మా బాధ్యత అని. హనుమంతరావుని undertaking ఇవ్వమన్నాను. నేను ఆఫీసరుగా వున్నాను ఎట్లా రాసి ఇచ్చేది అన్నాడు. కాగితము తీసుకుని నేనే రాసి ఇచ్చాను. నాకు ఏ విధమైన danger జరుగదు. వెళ్ళినాము. బ్రిడ్జి దగ్గరకు పోయేటప్పటికి బ్రిడ్జికి తగులుతున్నది బోటు. తగిలితే బోటు పడిపోతుంది. రాజమండ్రి ప్రజలంతా గట్టుపైనుండి చూస్తున్నారు. సాయిబాబా వస్తారు ఎట్లా వస్తారని. ఆ బ్రిడ్జి దగ్గరకు పోయాము బోటు వంగింది అవతలకు వెళ్ళింది. బ్రిడ్జి ఎట్లా దాటిందో ఎవరికి తెలియదు. పోయి తొమ్మిది గంటలకు correctగా అక్కడ open చేశాను. ఈ పొద్దు కూడా 8 o'clock అన్నాను. 8 o'clock అయ్యేసరికి కారు దిగాను. ఎప్పుడైనా ఒకటి రెండు నిముషాలు లేటు అవుతే నా వెంట వచ్చిన నరసింహన్ వల్ల. స్వామి మాట సత్యము. సత్యమును పాటిస్తాను. మీరు కూడా అంతో ఇంతో పాటించటానికి ప్రయత్నించండి. మీరు ఎక్కడికి వెళ్ళినప్పటికి ని సత్యసాయి కాలేజిలో చదివిన పిల్లలంటే ఆదర్శము నిరూపించాలి.